# ఆవేదన

**ఇంద్రకంటి రాజ్యలక్ష్మి**

తండ్రి నిద్రలోకి జారుకోగానే హాల్లోకి వచ్చి అలసటగా ఈజీ చైర్‌లో వాలిపోయాడు పవన్‌కుమార్. అర్థం కాని ఆలోచనలతో అతనిబుర్ర వేడెక్కిపోతోంది.

నాన్నగారి బాధేమిటసలు? ఆయనకేం తక్కువని అంతలా ఇదయిపోవాలి? తనకి మొదటినుండీ అనుమానంగానే ఉంది. ఒంటరి తనం దొరికితే చాలు శూన్యంలో చూపులు నిలిపి తనలోతానే ఘర్షణపడుతూ ఉంటారు. అలాంటి సమయాన ఎప్పుడైనా తనకంట పడితే "ఏమిటినాన్నా ఆలోచిస్తున్నారు? అనడిగితే ఎంతో తేలికగా నవ్వేసి విషయాన్ని దాచేసి ఇంకేదయినా కబుర్లుచెప్పి మరిపించ జూస్తారు.

అయినా ఆయన్ని మథ్యపెట్టే భయమూ బాధా వంతుల వారీగా ఆయన కళ్ళలో చోటు చేసుకుంటాయి. అవి తనచూపులనుండి తప్పించుకుపోవు. తనకి ఆయన దగ్గర కావలసినంత చనువు ఉంది. ఆయన్ని నిలవేసి ఎందుకు నాన్నా "ఏమిటి మీ బాధ?" అని కచ్చితంగా అడగనూ గలడు. కాని అందుకు ఆయన అభిమానం తట్టుకోలేదు. ఎలా అడిగినా దాని కాయన ఇన్‌సల్ట్‌గా ఫీలౌతారు. అంత సున్నితమైన మనసాయనది.

నిజానికైనా...పసితనానికి పెద్దరికపు హోదా మనిషికి ఎంత గర్వకారణమౌతుందో ఎదిగిన మనిషిని పసితనపు హోదా అంత పాతాళానికి కుంచించుకుపోయేలా చేస్తుంది. ఆ అవస్థలోనే ఆయన మనోదార్ఢ్యం సడలిపోయి ఆయన్ని బలహీనుడిని చేస్తోంది. ఆర్థికంగానైతేనేమి ఇల్లాలి సహచర్యం వల్లనైతేనేమి ఒక్కగానొక్క సంతానం తాను తన వల్లనైతేనేమి చివరకు ప్రజల్లో పలుకుబడిపరంగాచూసినా ఆయన తృప్తిగా ఊపిరి పీల్చుకోగల అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ఏ కోణంలో నుండి చూసినా ఆయన్ని గుండెపోటుకి గురి చేయగల బాధ తన దృష్టికి రావటంలేదు.

ఛ! ఇంట్లో మనశ్శాంతిలేకపోయాక ఎన్ని సిరిసంపదలున్నా ఏం చేసుకోను? ఆయనకి సమానంగా ఎదిగిన కొడుకుగా తానాయనకి ఏం చేయగలడు అమ్మ సమక్షంలో అయినా ఆయన పసివాడిలా గారాలుపోవటమే తప్ప మనసుని కాల్చేస్తున్న బాధేమిటో చెప్పక అంతు చిక్కని ఆకాశంలా మిగిలిపోతారు?

పవన్ ఆ సమస్యతో రాజీపడటంలో ఓడి పోయానన్నట్టుగా అసహనంగా కళ్ళు మూసుకున్నాడు.

"బాబూ!" కాత్యాయిని పిలుపునూతిలో నుంచి పిలిచినట్టుగా ఉంది.

ఉలికిపాటుగా కళ్ళు తెరచి "ఏమిటమ్మా?" అన్నాడు పవన్.

"మీ నాన్నగారు లేచారు. నిన్నోసారి రమ్మంటున్నారు"

తల్లిముఖంలోకి చూశాడు పవన్. జబ్బు పడిన దానిలా నీరసించి పోయిందామె ముఖం. కట్టూరుస్తూ తండ్రి గదిలోకి నడిచాడు.

"ఆయాసం తగ్గిందా నాన్నా" మంచానికి దగ్గరగా ఉన్న స్టూలుమీద కూర్చుంటూ అడిగాడు.

విశ్వనాధంగారి కళ్ళు కళ తగ్గి బేలగా చూస్తున్నాయి కొడుకువేపు. తరవాత భార్య మీదకి మళ్ళినాయి నెమ్మదిగా కాత్యా! మరేం భయంలేదుగాని వెళ్ళి వంటపని చూసుకో కూడదూ"

కాత్యాయిని ముఖం చిన్నబుచ్చుకునివెళ్ళి పోయింది. తనని అక్కడినుండి వెళ్ళమని ఆయన పరోక్షంగా చెబుతున్నారు. ఒక్కోసారి అర్ధాంగి, జీవిత భాగస్వామి అన్న పదాలని ఎందుకిలా ఖూనీ చేస్తారో అర్థం కాలేదామెకి.

"బాబూ! ఆ పాడుపడిన మసీదులో ఉన్న పిచ్చిది కొనప్రాణంతో ఉందిట కదూ?"

తమకేమాత్రం సంబంధం లేని ఆ ప్రశ్నకు పవన్ కనుబొమ్మలు ముడిపడినాయి అయినా "భూమ్మీద ఎందరో పుడుతూ ఉంటారు.... చస్తూఉంటారు అందులో చిత్రమేముంది నాన్నా! మీ రెందుకలా అనవసరమైన విషయాలన్నింటి గురించీ ఆలోచిస్తారు? మీరు మానసికంగా విశ్రాంతి తీసుకోవాలని డాక్టరు గారు చెప్పారు. మర్చిపోయారా!" మందలింపు ధోరణిలో అన్నాడు.

"పవన్....!" దీనంగా చూశారు విశ్వనాధం గారు. ఆయన గాజు కళ్ళల్లో చిప్పిల్లిన నీరు పవన్ గుండెని కలచివేసింది.

"ఛ! ఏమిటినాన్నా! మీరు బొత్తిగా పసి వారౌతున్నారు. మీరు నిశ్చింతగా పడుకోండి. ఇంత వాడినున్నాను. మీకేం నాన్నా! నా మీద నమ్మకంలేదా?"

"లేదురా నాన్నా! నువ్వు నా కొడుకువని రొమ్మువిరిచి గర్వంగా చెప్పుకోగలనురా కాని.... నువు చావుబ్రతుకుల గురించి అంత తేలిగ్గా చెప్పావే.... అదే అవస్థలో మీ అమ్మే ఉంటే ఇలా అనగలవా?"


పవన్‌కి కోపంవచ్చినా తమాయించుకున్నాడు, "నాన్నా....! ఇప్పుడా అవస్థలో అమ్మ లేదుగా? ఎందుకా అశుభం మాటలు? అయినా అందరమూ ఎప్పుడో ఒకప్పుడు పోవలసిన వాళ్ళమేనని పొయ్యేవాళ్ళ స్థానంలో మనల్ని మన వాళ్ళని ఊహించుకుంటూ పోతే ఇంక 'విశ్రాంతి' అన్న పదం నామరూపాల్లేకుండా పోతుంది" అసహనాన్ని దాచుకుంటూ అన్నాడు పవన్.

"నీకెలా చెప్పనురా పవన్....!" నుదురు బాదుకున్నారు విశ్వనాధంగారు.

"నాన్నా! మీ ధోరణి విపరీతంగా ఉంది. మీరు ఇప్పుడు నాకేమీ చెప్పనక్కర్లేదు. అన్ని భారాలు నామీద వదిలి ప్రశాంతంగా ఉండండి బాబు!"

"నీ ముందు నేను బయట పడిపోవటం

**ఈ ఒక్క స్వార్థం వల్లేకాదు నేనామె కడుపు పంటని దోచుకుంది. ఆమె కడుపు పండేందుకు కారణం....నేనూ కావచ్చునేమో....? అలా కొంత నా పాపాన్ని కడుక్కున్న వాడిని అవుతానేమోనన్న ఆశ! అదీ గాక మతి స్థిమితం లేని ఆమె దగ్గర ఆ బాబు రక్షణకి గ్యారంటీ ఏమిటి?**




లోనే నన్ను పీడించే బాధనుండి నాకు విముక్తి గాని విశ్రాంతిగాని లభించేది.... కాని నన్ను అసహ్యించు కుంటావేమో... నన్ను వదిలి పోతావేమోనని భయంగా ఉందిరా!" కొడుకు ముఖంలోకి చూడలేక తల పక్కకి తిప్పేసు కున్నారు విశ్వనాధంగారు.

"ఎంత పొరపాటుగా అర్థం చేసుకున్నారు నాన్నా! నేను.... మిమ్మల్ని అసహ్యించు కోవటమా?" విస్ఫూరం ధ్వనించింది పవన్ కంఠంలో.

"అవకాశం ఉంది పవన్! నేను చేసిన దాన్ని నీ దగ్గర దాచటంలో అనిభవిస్తోన్న ఈ నరకయాతన కన్నా.... నీ ముందు దోషిలా తలవంచుకోవటంలోనే నాకు తృప్తి ఉందని పిస్తోంది. లేకపోతే నా ఆత్మసాక్షి నన్ను వదలదు క్షణక్షణం నన్ను చంపుకుతింటోంది...." ఆయాసంగా కాసేపు ఆగాడాయన.

తండ్రి హృదయాంతర్భాగంలో నుండి బరువుగా వెలువడుతోన్న ఆ మాటలకి అర్థాలు పవన్ ఊహకైనా అందక అతన్ని ఆందోళనకి గురిచేస్తున్నాయి మౌనంగా చూస్తు ఉండి పోయాడు.

"నేనూ నీలాగే తండ్రికి ఒక్కడినే! కానీ ఇప్పుడు నీకున్న స్థిరత్వమూ తెలివి తేటలూ అప్పట్లో నాకులేవు. దానికితోడు అమ్మానాన్నల గారాబం నేను ఆడింది ఆట పాడింది పాటగా సాగేది. మా ఆకతాయి కుర్రకారు జట్టుకి నేనే కమాండర్ని. ఇప్పుడు చావుబ్రతుకుల్లో ఉన్న ఈ పిచ్చిది అప్పుడు మంచి యవ్వనంలో ఉండేది. అది పిచ్చిదని దాని యవ్వనానికి తెలీదు కదా! కాముకుల కళ్ళకి ఆ పిచ్చిది ఓ అందమైన ఆటబొమ్మ. అదీ.... ఎవరిదీ కాని

ఆటబొమ్మ. అది అందరి స్వంతం.... పెద్ద మనుషులుగా చలామణీ అయ్యేవారు దాని విషయంలో తేలుకుట్టిన దొంగలే. అది గాలీ వెలుతురులా అమాయకంగా అందరికీ స్వంత మైంది."

"ఆ విషయాలన్నీ మరెప్పుడయినా చెప్పొచ్చుగా నాన్నా! పొద్దుటినుండి అవస్థ పడుతూ ఉన్నారు. కొంచెం స్థిమితపడండి! తరువాత మీరేమి చెప్పినా వింటాను...."

"ఊహుం! నన్నాపకు పవన్. ఈ బల హీనక్షణం దాటిందీ అంటే....మళ్ళీ అహం నానోరు మూయవచ్చు...ఆ రోజు నా మనసు మరో దారి మళ్ళితే నీ ఉనికి.... ఎక్కడ.... ఎలా ఉండేదో....చెప్పలేను. కాని నీ తల్లి చివరి ఘడియల్లో ఇలా అనాధ అయిఉండేది కాదు....

"నాన్నా!" వినలేనట్టుగా అరిచాడు పవన్. కలవరంతో రోమాలన్నీ నిక్కబొడు చుకున్నాయి. "నా తల్లేమిటి...? చివరి ఘడి యల్లో ఉండటమేమిటి? మీరు స్పృహలో ఉండే మాట్లాడుతున్నారా అసలు?" కంపించే స్వరంతో అడిగాడు.

తెగింపును సూచించే సుదీర్ఘమైన నిట్టూర్పు వెలువడింది విశ్వనాధంగారి గుండెలోనుండి.

"నువ్వనుకుంటున్న నీ తల్లి కాత్యాయని గురించికాదు నేనంటోంది....

"మరి...." తలమీద పెద్ద బండరాయి ఏదో పడబోతున్న అనుభూతి కల్గుతోంది పవన్‌కి.

"నిన్ను కన్న తల్లి గురించి ... ...!" క్షీణ స్వరంతో అన్నారాయన.

"అంటే.... నేను మీ కన్నకొడుకును కానా? అయితే....అయితే నా తల్లెవరు? చెప్పండి నాన్నా?"

"చెప్పటానికేగా పవన్ పిలిచింది. పోతే గుండె దిటవుచేసుకుని విని కన్నకొడుకువై నందుకు మాతృ ఋణం తీర్చుకో. నిన్ను ఈ ఇరకాటంలో పెట్టిన నాకు ఎంత పెద్ద శిక్ష వేసినా భరిస్తాను కాని....పవన్ నాకు నువ్వు దూరంకాకూడదు. కానని మాట ఇవ్వుముందు" దుఃఖావేశంలో చెప్పారు విశ్వనాధంగారు.

ఆలోచించాడు పవన్.

"........నాన్నా! నన్ను కన్నది ఎవ రైనా....నాకు తెలిసిన అమ్మా నాన్నా ఈ ఇంట్లో ఉన్నారు. నేను మీ కన్నకొడుకుని కాదన్న విషయాన్ని మీరు....మీఅంతట మీరు చెబుతోంటే 'ఇది నిజంకాదూ.' అని ఎలుగెత్తి అరవాలనిపిస్తోంది. అంత సహజంగా పెంచారు నన్ను. ఇది.... కేవలం మొదటి సారిగా నేను రుచిచూసిన దురదృష్టం!.... నేను గుండె రాయిచేసుకోగలను. చెప్పండి? ఎవరు నన్ను కన్నతల్లి?" ఉధృతంగా పొంగు కొస్తోన్న ఆవేదనా ప్రవంతికి కొంత ప్రయ త్నం మీద ఆనకట్టవేయగలిగాడు పవన్.

"ఈనాడు పాడుపడిన ఆ మసీదులో కొన ప్రాణంతో కొట్టుకులాడుతుందే...ఆ పిచ్చిది..! ఆమే నీకు జన్మనిచ్చింది....!"

పవన్ దృష్టి చైతన్యాన్ని కోల్పోయింది. చింపిరి జుట్టు....కుష్కించిన శరీరం ..అస్త వ్యస్తంగా ఒంటికి చుట్టబెట్టిన గుడ్డపేలిక. చేతిలో ఊతకర్ర....ఆకారాన్ని కోల్పోయిన ఓ సత్తుగిన్నెతో దైన్యంగా కనిపిస్తోంది ఆ

అప్పులు — శ్రీచంద్ర...






### ఫీట్లు

టెన్త్ ఫస్టక్లాస్"లో పాసయ్యాడు రాము.

"సినిమాకి వెళదామా? సర్కస్‌కి వెళదామా?" అడిగాడు తండ్రి.

"సినిమాలో హీరో హీరోయిన్‌ల ఫీట్లకన్నా సర్కస్‌లోని జంతువుల ఫీట్లే నయం" అన్నాడు రాము.

—ఐ. పి. వాట్స్ (గోదావరిఖని)

పిచ్చిదాని రూపం కాదు! కాదు నన్ను కన్న తల్లి రూపం! కళ్ళలో నీరూరింది.

"పవన్! ఆవేశం తెచ్చుకోకు నాన్నా! ఇపుడు నీ మనసులో ఎలాంటి సంఘర్షణ జరుగుతోందో ఊహించుకోగలను! ఈ పరి స్థితిని నీకు కల్పించిన నాకు నీకు తోచినరీతిగా శిక్షవెయ్యి. నువు నా చేతుల్లో ఎదిగినవాడివే! కాని నా పొరపాటుని నీ ముందు పెట్టిన క్షణాన...నేను నీ ముందు పసివాడిని ....! నీకు నేను తండ్రినన్న అహం నాకు లేదు.... ఈ రోజు నాకు కావలిసినంత పలుకుబడీ కావలిసి నంత శ్రీమంతం అన్నీ ఉన్నాయి. నేను మానవాతీతుడిని కాను! మామూలు మనిషిని కూడాకాని ఓ బలహీన క్షణం! మనిషి పశువుకన్నా హీనంగా ప్రవర్తించగలడన్న నిజాన్ని....నేను నిరూపించిన క్షణం ఆడదైతే చాలనుకొన్న అంధత్వం నన్ను ఆవరించిన క్షణం....బాబూ! నేనా పిచ్చిదాని యవ్వనంతో ఆడుకున్నాను.

తరువాత నా మనసుని ఆవరించిన అంధ త్వం పోయింది. అప్పుడు గాని నాకర్థం కాలేదు.... నన్ను నిరంతరం పీడించే ఓ భయంకర నరకానికి నేను పునాదులు వేసు కున్నాను అని. అందుకుతోడు కాత్యాయిని మంచితనం నన్ను మరీ కృంగదీసేది.

చిత్ర మేమిటంటే....ఇటు కాత్యా! అటు పిచ్చిది ఇద్దరూ గర్భం ధరించారు. రెండు రోజుల తేడాతో ప్రసవించారు. కాని కాత్యా ఎన్నో కలలు కని ఎంతో యాతన అనుభ



**శంఠ**

'అందమైన ఆడదాన్ని పెళ్ళి చేసుకునే వాడు పరమమూర్ఖుడు శంఠ." అన్నాడు గోపాల్.

"పోన్లెండి. పెళ్ళయిన పదేళ్ళకయినా నన్ను పొగిడారు" అంది మురిపంగా లలిత.

—జి. దేవకి (బొంబాయి)

వించి కొడుకును కన్నది. పుట్టాక గంటకన్నా ఎక్కువ బ్రతుకలేదా శిశువు! కాత్యాకి అప్పటికింకా స్పృహ రాలేదు. నాకు చాలా భయమేసింది. సున్నితమైన మనస్తత్వంగల కాత్యా తన కొడుకు చచ్చిపోయాడన్న నిజాన్ని భరించగలదా! ఊహూ! నా కాత్యాకి ఆ చేదు నిజం తెలియకూడదు. ఆమె హృదయ విదారకంగా ఏడవటం నేనూహించుకోలేను.

సమస్యని తేల్చాలి! ఎలా....? తీవ్రంగా ఆలోచించాను. అంతే! టాక్సీ తీసుకొని ఇక్కడికి వచ్చాను. మృత శిశువుని గుడ్డల్లో చుట్టుకుని....! గుండె రాయి చేసుకున్నాను. ఆ మృత శిశువుని మసీదులో ఉన్న పిచ్చిదాని పక్కలోవేసి.... వణికే చేతుల్తో ఆ అర్ధరాత్రి దాని కొడుకుని దొంగిలించాను. అదృష్టవశాత్తూ ఆ పిచ్చిది మంచి నిద్రలో ఉంది. ఆ క్షణాన ఆమెని చూస్తోంటే జాలి, కృతజ్ఞతా నాలో పోటీలు పడ్డాయి. ఏమయితేనేం నా కాత్యాని పుట్టెడు దుఃఖంలోనుండి రక్షించుకున్నాను.

ఈ ఒక్క స్వార్థం వల్లే కాదు నేనామె కడుపు పంటని దోచుకుంది. ఆమె కడుపు పండేందుకు కారణం.... నేనూ కావచ్చునేమో....? అలా కొంత నా పాపాన్ని కడుక్కున్న వాడిని అవుతానేమోనన్న ఆశ! అదీగాక మతి స్థిమితం లేని ఆమె దగ్గర ఆ బాబు రక్షణకి గ్యారంటీ ఏమిటీ? అలా ఆలోచించటం కూడా జరిగింది.

నేను చేసింది పాపమా...? పుణ్యమా? అన్న ప్రశ్నకి నా దగ్గర ఇప్పటికీ సమాధానం లేదు. అలా నిన్ను కాత్యాయిని ఒడిలో వేశానన్న తృప్తి కూడా నాకెంతో సేపు నిలవలేదు. నాకు భయం పట్టుకుంది. ఈ పిచ్చిదాని సంతానం అందరిలాగే ఉంటుందా....? అందరిలా ఏ లోపమూ లేకుండా పెరుగుతాడా అన్న శంక నన్నెప్పుడూ నీడలా వెంటాడేది. అలా నీ 'ఉక్కు'... 'ఉంగా' అన్న మాట దగ్గర్నుండీ 'అమ్మా' అన్న అన్నమాట వరకూ నేను ఆత్రంగా అదీ ఓ వింతే అయినట్టు పదే పదే విన్నాను.

తరవాత క్రమంగా శారీరకంగానూ మానసికంగానూ నీ ఎదుగుదల నా భయాన్ని పటాపంచలు చేసింది. ఈనాడు నన్ను పసివాడిని చేయగల ఔన్నత్యాన్ని చూడగలుగుతున్నాను నీలో. ఇక్కడికి తృప్తిపడదామా అంటే.... చెప్పానుగా పవన్....! వయసు చేసిన కోతి పనికి ఓ భయంకర నరకానికి పునాది వేసుకున్నానని... అందుకే కొనఊపిరితో ఆ పిచ్చిదాని జ్ఞాపకాలు నా గుండె మీద సమ్మెట పోట్లలా పడుతున్నాయి. చెప్పు.... ఈ బాధకు ఉపశమనం ఎలా?" నిప్పు కణాలు నీటిని చిమ్మినట్టుగా విశ్వనాథం కళ్ళలో నీరు ఊరుతున్నాయి.

పవన్ ముఖంలో భావాలు వేగంగా కదులుతున్నాయి. పాపం చేయటం తప్పు. ఆ తప్పుని తప్పుగా గుర్తిస్తే అది గొప్పతనం! దాన్ని దిద్దుకుని ప్రాయశ్చిత్తం చేసుకోగలిగితే అది దైవత్వం!!

ఈ మూడు క్రియలకూ ప్రతిరూపం తనను పెంచిన ఈ పెద్ద మనిషి. సంఘంలో ఓ భాగమైన కొందరు ఘనుల పుణ్యం వల్ల ఆ పిచ్చిది సంఘానికి బహూకరించే ఓ బిచ్చగాడిని చేరదీసి ప్రయోజకుడిని చేసిన పాపం ఏపాటిది? అయితే తన ప్రయోజకత్వం తన కన్న తల్లికి ఎందుకూ పనికిరాకుండా పోయింది. హుఁ! ఆమెని పిచ్చిదాన్ని చేసి దేవుడే ఆమెకు అన్యాయంచేశాడు. న్యాయాన్ని పొందే అవకాశానికి అదృష్టానికి ఆ అభాగి జీవితంలో చోటెక్కడ మిగిలిందనీ?


"పవన్! నీ మౌనంతో నన్ను హింసించకు. నా మీద కోపంగా ఉంటే ముఖాన్నే ఎడాపెడా తిట్టేసెయ్ సంతోషంగా భరిస్తాను కాని....

తల అడ్డంగా తిప్పాడు పవన్. "లేదు! మీ మనసు పశ్చాత్తాపంలో స్నానంచేసి స్వచ్ఛమైంది. మా అమ్మతో అంతా ఆడుకున్నారు. ఆడదానిగా పుట్టి 'అమ్మ' కాగల కనీసపు అర్హత లేకపోయినా ఆమెను అమ్మను చేశారు. కాని ఆమె సంతానానికి తండ్రి కావటానికి ఎవరు ముందుకొచ్చారు? అలా మీరొక్కసారి పొరపాటుపడి కాలు జారటమే నా జీవితానికి వరం అయింది. మా అమ్మ మీ దృష్టిలో పడకపోతే.... నేనూ మీ దృష్టిలో పడకపోదును అలాకాకపోయి ఉంటే.... ఈనాడు నేను బిచ్చగాళ్ళ సంఘానికో దొంగలముఠాకో నాయకుడిని అయ్యేవాడినికాదూ? అలాంటి దుర్దశలోనుండి తప్పుకోగలిగానూ అంటే ఆ పుణ్యం మీదికాదా?" జ్ఞానం తెలిశాక తొలిసారిగా కంటతడి దేరింది పవన్‌కి.

తృప్తిగా నిట్టూర్చారు విశ్వనాథంగారు. ఈసారి సంతోషం రూపంలో ఆయన కంట

జబ్బు.

AVM



సీటిసుడి కనిపించింది. అయితే...అయితే నా మీద నీకు కోపంగానీ అసహ్యంగానీ లేవుగదా పవన్?"

"ఊహుఁ! నేనెవరి సంతానమైనా మీ చేతుల్లో పెరిగినవాడిని కదానాన్నా! మీరిలాంటి శంకపెట్టుకోవద్దు."

"అది చాలు పవన్! ఈ జీవితానికిదిచాలు! నన్ను నా బలహీనతలను అర్థం చేసుకోగల నీవు నా కొడుకువి కాదు. నాకీ ముసలితనంలో దేవుడిచ్చిన తండ్రివి నాకు దూరం అవుతావని నన్నసహ్యించుకుంటావని వేగిపోయానురా! ఇక నాన్నా అన్న పిలుపుకి నోచుకోనేమోనని భయపడ్డాను." ఆయన మాటల్లో ధ్వనించే దైన్యానికి చలించిపోయాడు పవన్. "నాన్నా!" అంటూ ఆయన చేతిలో చేయివేశాడు ఆ తండ్రి స్పర్శలో మాటలకందని ఆపేక్ష పవన్ గుండెని ప్రియమారా పొదివిపట్టుకుంది. అది గొంతుమూగపోయి ఇద్దరి మనసుల్లోని ఆరాటాన్ని అనునయాన్ని కళ్ళతో ప్రకటితం చేసుకునే ఓ దివ్యానుభూతి.

గుమ్మంలో వినిపించిన గాజుల అలికిడి ఆ తండ్రీ కొడుకులని వాస్తవంలోకి లాక్కొచ్చింది. ఇద్దరి చూపులూ అటుకేసి తిరిగినాయి.

కాత్యాయిని! మనసులో కదులుతోన్న నిషూరం కళ్ళలో స్పష్టంగా ప్రతిఫలిస్తోన్నా.... పెదాలు మాత్రం తాము స్వంతం చేసుకున్న చిరునవ్వుని వదలలేదు. ఆ తండ్రీ కొడుకులని మార్చి మార్చి చూసింది. తప్పుచేశానన్న భావాన్ని దాచలేని కళ్ళని వాల్చేశారు విశ్వనాథంగారు. దారితప్పిన పక్షికూనలా బిత్తరపోయి చూస్తున్నాడు పవన్.

తన గుండెల్లో ఊపిరితో సమానంగా పెంచుకున్నాను...'వీడు....వీడు నా కన్న కొడుకు కాదా....? తను వీడిని గుండెలకి హత్తుకుని తన పాలిచ్చి పెంచింది! వాడితో ఎన్ని ఆటలు...? ఎన్ని అనుభవాలు? అన్నీ.. అన్నీ నన్ను నేను మభ్యపెట్టుకున్నవేనా? నేను మోసం చెయ్యబడ్డానా? ఊ....? ఊహుఁ! అలా ఎందుకు అర్థం చేసుకోవాలి...? నేనంటే ఈయనకి పిచ్చిప్రేమ! ఆ ధీమాయే తనకి కొండంతబలం! ఇన్నాళ్ళు ఈయనతో చేసిన సహవాసం...ఒక్కసారి ఊహించుకుంటేచాలు...నన్ను ఈయన మోసం చేశారన్న దానికి ససేమిరా ఒప్పుకోదు మనసు. నన్ను కాపాడుకోవటానికే చేసిన పని ఇది

దైన్యం నిండిన ఆ కళ్లు క్షమించమన్నట్టుగ దీనంగా చూస్తున్నాయి. ఇన్నాళ్ళుగా తమ రక్తం పంచుకు పుట్టిన బిడ్డ దక్కకుండాపోయాడని...తనో అక్రమ సంతానాన్ని పెంచుకుంటున్నానని ఆయనెంత కుమిలిపోయారో....? పోనీ....ఇదో పీడకల! కష్టాలన్నా...మనస్పర్థలన్నా తనకు మొదటి నుండీ భయమే అందుకే తన పరిధిలోకి ఏ కష్టం వచ్చినా అందువల్ల మనసు అంపపు కోతకు గురి అయినా తట్టుకుని ఆ కష్టంలో సుఖాల్ని వెతుక్కోవటం అలవాటు. ఆ అలవాటే తన ముఖంలోని చిరునవ్వుని కాపాడుకొస్తోంది. హుఁ! ఇన్నాళ్ళుగా ఈయన కడుపు కాలినా ఆ బాధని ఒక్కరే పంచుకున్నారు. తన భర్త గొప్ప మనిషి కావచ్చు. కాని మానవతీతులు కాదుగదా. అందుకే అడుసు తొక్కి ఈవిధంగా కాళ్ళు కడుక్కున్నారు. ఇపుడిది తప్పు అని ఆయన్ని నిలదీసి హింసిస్తే తనకేం జరగకపోగా అదనంగా కష్టాలు, ఎందుకొచ్చిన బాధ? ఆ మాటకొస్తే ఆయన మాత్రం ఏం సుఖపడ్డారని? వద్దు బాబూ! తనకీ చిక్కులు... పిచ్చి మనసు బాధ పడినా నెమ్మది అదే స్థిమిత పడుతుంది.

అలా నిర్ణయాన్నికొచ్చి మెల్లిగా భర్త పడుకున్న మంచాన్ని చేరింది కాత్యాయిని.

"ఏమండీ! ఈ విషయంలో నేను మీ జీవితాన్ని పంచుకున్నానన్న విషయం మర్చిపోయార్రా.... కాక....మీ అంత గొప్ప మనసు నాది కాదనుకున్నారా?"

"అదికాదు కాత్యా...."

"మీరు ఇంకేం చెప్పొద్దుగాని....ఇలాంటి నిజాలు కోటి రూపాల్లో నా ముందు నిలబడినా....నాగుండెల్లో దాచుకుని నా ప్రాణంలో ప్రాణంగా పెంచుకున్నాను. నా పాలతో పెరిగిన శరీరం వాడిది. నా ఊపిరికి బలం వాడు. అలాంటి నా పవన్‌ని. నా బాబుని ఒక్క మాటతో నా కొడుకు కాదంటే....నేను వినిపించుకోను. నాకా విషయమే అక్కర్లేదు. ఇదీ నా పీడకలల్లో ఒకటిగా తీసుకొని...మరిచిపోతాను." అంటూ కన్నీళ్ళతో కొడుకు వైపుకి తిరిగింది.

"ఏరా నాన్నా! మీ నాన్నగారు చెప్పిందంతా విన్నావుగా? చెప్పు? నేను నీ తల్లిని కాదంటే నీ మనసొప్పుతుందా? నువ్వు మా అమ్మని కాదు అని అనగలవా?"




## డెత్ సర్టిఫికెట్

చనిపోయిన తన బంధువు డెత్ సర్టిఫికెట్ కోసం అతనికి వైద్యం చేసిన డాక్టర్ దగ్గరకు వచ్చాడు దయానందం.

"చనిపోయినట్టు సర్టిఫికెట్ ఇవ్వాలా?" అడిగాడు డాక్టర్.

"మీరు వైద్యం చేసినట్టు ఇస్తేచాలు" అన్నాడు దయానందం.

—కొండపర్తి (హైదరాబాద్)





మేకప్

'నాన్న డ్రెస్సింగ్ రూమ్‌లో కెళ్ళి ఇంకా రాలేదమ్మా....! అన్నాడు ముఖ్య మంత్రి కొడుకు తల్లితో.

""ప్రతిపక్ష నాయకుడు సినిమానటుడట. ఆయన కన్నా అందంగా కనపడాలని మేకప్ చేసుకుంటున్నారు లేరా...." అంది తల్లి.

—ఎ. శ్రీనివాసులు (సత్యవేడు)

తల్లి ముఖంలోకి దీనంగా చూశాడు పవన్. "అమ్మా!" అన్న పదం వెలువడింది అతని పెదాల మధ్యనుండి. తనతల్లి తనకు జ్ఞానం తెలిసినప్పటినుండి పంచి ఇచ్చిన ప్రేమంతా మనసులో మెదిలింది. కళ్ళలో తడి పేరింది. పిచ్చిదై ఉండీ అనాధగా పాడు గోడలమధ్యన ఎంత యాతన పడి తనకు జన్మను యిచ్చిందో "నువు నా కొడుకువిరా నాయనా" అంటూ తనని దగ్గరకు తీసుకునేదా? తనని ఓ బొమ్మని చేసి ఆడుకుని తన పిచ్చి చేష్టలతో ఎప్పుడో నా ప్రాణమైనా తీసేది. అలాకాక బ్రతికినా ఓ దొంగగానో, బిచ్చగాడిగానో మిగిలేవాడు తను. నిజంగా ఆనాటి ఈ విశ్వనాధం గారి పాపమే తన బ్రతుక్కి వరమైంది. నిజానికి తన పుట్టుకనిబట్టి చూస్తే తానింత దర్జాగా బ్రతికే అర్హత ఉందా? తన కన్నతండ్రి ఎవరు? ఎందరి కామదాహం తీర్చి తనని కన్నది ఆ పిచ్చి తల్లి? ఓహ్...' ఊహించు కుంటే నాకే నా శరీరం మీద అసహ్యం పుడు తోందే." అలాంటి నన్ను కొడుకులా పెంచ గలిగిన విశ్వనాధం గారిది, నేనెవరో తెలిసీ నన్నింకా కొడుకుగా చూడగలుగుతున్న ఈ కాత్యాయినిది ఎంత గొప్ప మనసు అయి వుండాలి?

"పవన్! ఏమిటంత ఆలోచన? కళ్ళల్లో ఆ నీరేమిటి? ఊఁ... నీ తల్లిని నీకు దూరం చేశామని మా మీద కసిగా ఉందా?" వినలే నట్టుగా చూశాడు పవన్. "అమ్మా! ఎంత మాట అన్నావమ్మా. ఎక్కడో అడుక్కు తిని బ్రతకాల్సిన నా జీవితాన్ని మీ దయతో ఈ దారి మళ్ళించారు. అలాంటి మిమ్మల్ని కాదు అంటే నాకు పుట్టగతులుంటాయా?" జాలిగా నిషూరంగా అన్నాడు.

విశ్వనాధంగారు ఆశ్చర్యంగా ఆ తల్లికొడుకులని చూస్తున్నారు. అంటే ఇరవైఆరేళ్ళుగా తన హృదయాన్ని మదించి మదించి పీడి స్తోన్న ఈ విషయాన్ని వీళ్ళిద్దరూ ఇంత తేలికగా ఎలా తీసుకో గలుగుతున్నారు? ఏది ఏమయినా కాత్యా మనసు చాలా గొప్పది. సహజంగా అయితే ఈ విజం తెలుసుకున్న ఆమె మనసు ఓ కల్లోల వాహిని అవుతుంది. అది గుండెల్ని తన్నుకుని ఎగిసి విరిగిపడే అలల కల్లోలం. అంత కల్లోలాన్ని చిటికెలో అదిమిపట్టి ప్రశాంతంగా ఉండగలుగుతోంది. ఎంత నిబ్బరం! ఆ మాటే అడిగాడు.

"అవునూ కాత్యా? నీకు నామీద కోపం అసహ్యం కలగటం లేదా?"

"ఎందుకు కలగాలండీ? బ్రతికిన న్నాళ్ళు సుఖంగా ఉండిపోక కోపమూ, అసహ్యమూ తెచ్చుకుని ఏం సాధించాలి గనక? కష్టాన్ని కడుపులో పెట్టుకుంటే నిప్పుని ఒడిలో పెట్టుకున్నట్టు. ఎప్పుడూ ఈ కష్టాల్ని నాన్చకూడదు. మనలో మనం ఘర్షణ పడి అయినా సరే కష్టాల అంతు తేల్చాలి. పవన్ మాటకొస్తే నాకన్నా ప్రపంచ జ్ఞానం వాడికే ఎక్కువ! వాడేం ఆలోచించుకున్నా వాడి ఇష్టం."

"అంటే.... అమ్మా! అభిమానపరంగా చూస్తే నేను ఇంత భోగానికి ఈ అదృష్టాన్ని అనుభవించటానికి అనర్హుడిని. నా పుట్టుక పరంగా చూస్తే మీ నీడలో నిలబడటానికి కూడా అర్హత లేని వాడిని." అవమానంతో కుచించుకు పోతూ రుద్ద కంఠంతో అన్నాడు పవన్.

"చాల్లేరా! పెద్ద చెప్పొచ్చావు.... అర్హత లట.... అదృష్టాలట! అలాంటి మాట లింకెప్పుడయినా అన్నావంటే నేను చచ్చినంత ఒట్టు. సుఖమూ శాంతీ మనల్ని వెతుక్కుంటూ ఎప్పుడూ రావు. రావాలి అంటే.... మన పురాణగాధల్లో క్షీర సాగర మధనం ఉంది. హాలాహలం పుడితేనే అమృతం పుట్టింది. అమృతం కావాలనుకున్నప్పుడు హాలా హలాన్ని అందుకోగల్గాలి అది భరించే టప్పుడు కొంత బాధ ఉంటుంది. మరి అదే కదా జీవితం కష్టమూ, సుఖమూ... పగలూ, రాత్రి పగలు మేలుకుని రాత్రిళ్ళు నిద్ర పోతాం. అలాగే పిచ్చిమనసు సుఖాల్ని సంతోషంగా తీసుకుంటుంది. కష్టం వచ్చేసరికి నీలాగే అర్హతలూ అదృష్టాలూ అంటూ బరువు మాటలు చెబుతారు. మనసు మరొకరు ఓదార్చి నప్పటికన్నా దానంతట అది స్థిమిత పడి నప్పుడే చాలా తేలిక అవుతుంది." అంటూ భర్త వైపు తిరిగింది. "ఏమండీ! మీరీ విష యాన్ని పవన్ వాడికి చెప్పాల్సిందే కాదు. చెప్పి వాడి మనసు గాయపరిచారు. ఇక వాడు మామూలు మనిషి కావటానికి కొంత సమ యం ఎలాగూ పడుతుంది. మీరిద్దరూ కష్టాన్ని భూతద్దంలో నుండి చూడటం మానేస్తే ఓ మాట!....

విశ్వనాధంగారు, పవన్ ఏమిటన్నట్టుగా చూశారు. "ఇదివరలో.... అనాధ ప్రేత

నొప్పి.



సంస్కారాలు మూడు నాలుగు చేశారు. అలాగే ఇపుడీ పిచ్చి మనిషి శవ సంస్కారం చేయండి." అంటూ ఆ ఇద్దరి కళ్ళలో కనిపించిన ఆందోళన చూసి "అవును, ఇందాక మన సంగన్న చెప్పాడు. ఆ పిచ్చామె చనిపోయింది. పవన్‌ని మనకిచ్చినందుకు కృతజ్ఞతగా ఆమె దశదిన కర్మలు శాస్త్రోక్తంగా జరిపిద్దాం." అక్కడి వెళ్ళతోన్న పవన్ చూసి పవన్! ఆ శవాన్ని మనింటికి తెప్పించు. నేనూ మీ నాన్న ఆ ఏర్పాట్లు చూస్తాము." అంది.

వెళుతోన్న పవన్‌ని జాలిగా చూడసాగారు విశ్వనాథం గారు.

"మీరీ విషయం నా ఒక్కదానితో చెబితే సరిపోయేదండి. అనవసరంగా వాడిని బాధ పెట్టారు." అంది సాలోచనగా పవన్ వెళ్ళే వైపు చూస్తు.

"నాకేం తెలుసు కాత్యా! నిన్ను మామూలు ఆడదానిగా తీసుకుని నీ దగ్గర దొంగనయ్యాను. అయినా నీలాంటి తల్లి ఉండగా వాడికేం? దీపావళి అమావాస్యని మరిపించినట్టే నువు కష్టాల్ని మరిపించగలవు" ఆమెని ఆరాధనగా చూస్తు అన్నారు విశ్వనాథంగారు.

"సర్లెండి కాస్త స్థిమితపడి ఆ చావు చేసేందుకు ఏర్పాట్లు చూడండి ముందు" అన్నది.

"ఇంకా స్థిమిత పడకపోవటం ఏమిటి? తుఫాను వస్తుందని భయపడే సమయంలో చల్లటి గాలి మాత్రమే వీచింది." అంటూ లేచి కండువా భుజాన వేసుకుని బయటకు నడిచారు విశ్వనాథంగారు.

ఆ క్షణాన తనని తాను మరచిపోయేందుకు ప్రయత్నిస్తూ పనుల్లో లీనమయింది కాత్యాయిని.

మసీదు దగ్గర గుమిగూడిన జనం విరాళాలు సేకరించి శవాన్ని ఊరేగించాలని చూస్తున్న సమయంలో ఆ బరువు భారాన్నంతా ఒక్క విశ్వనాథంగారే నెత్తిన వేసుకుంటున్నారన్న వార్తవిని ఆయన దాన గుణాన్ని జనం రకరకాలుగా కీర్తించారు. ఆ పొగడ్తల్ని విశ్వనాథంగారి కుటుంబం తేలు కుట్టిన దొంగల్లా భరించింది. తమది స్వార్థమా? త్యాగమా? అన్న ప్రశ్న విత్తు ముందా చెట్టు ముందా అన్నట్టుగానే మిగిలిపోయింది. ✱



## వయస్సు

అది లెక్కల క్లాసు.

"రవీ! ఒకరు జూలై ఒకటి 1962 లో పుట్టారు. అయితే ఒకటి జూలై 1974 నాటికి వయస్సెంత వుంటుంది? అడిగారు.

"మాస్టారూ! అది ఆడవారి వయస్సా! మగవారి వయస్సా! అడిగాడు రవి.

—సిరాజ్ (జనగామా)


# యన్.టి.ఆర్. రాజకీయాల పరిశీలన

ప్రతి ఒక్క తెలుగు వాడు చదివి తీరవలసిన 'వ్యాసపీఠం'

# నటరత్న: మక్కళ్ తిలకం: రామాయణంలో పిడకల వేట

రచన: నాటి "ఆంధ్రప్రభ శాస్త్రి"




* పుస్తక విక్రేతలకు 25% కమీషన్.

For trade terms, contact
**Cards Crafts Classics**
8 State Bank Street, P.B. No 2421, Madras-600 002.
Grams: "GREETCARDS" Phone: 83792

ధర: రు. 3/-

SA/B/01